

బీఆర్ఎస్‌లో చేరిన బొమ్మకల్లు కాంగ్రెస్ నాయకులతో మంత్రి దయాకర్‌రావు

## బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక

పెద్దవంగర, అక్టోబర్17 : పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెంటే ఉంటామని మంగళవారం బొమ్మకల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గంగారపు వెంకన్న, సుమంత్, రాజేశ్, యాకన్న, సోమయ్య, ద్రావిడ్ కొడకండ్లలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రవీందర్‌నాయక్, మండల మాజీ అధ్యక్షుడు సోమనర్సింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ కమలాకర్‌నాయక్, ఉపసర్పంచ్ ఐలయ్య, మాజీ ఎంపీటీసీ వెంకట్రామయ్య, నాయకులు గంగాధర్‌యాదవ్, రవి, రామ్మూర్తి, సమ్మయ్య పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**

jobs Apply Now!

★GNM నర్సులు, అనుభవం గల LAB టెక్నిషియన్స్ & OT అసిస్టెంట్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM
NTW-0305

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం–16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-320252

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**CHANGE OF NAME**

★I, **FARHATH YASMEEN W/O. MOHAMMED RAFEEQ PASHA,** R/o. 3-1-243/6/1, Kakatiya Colony Near Reliance Smart, Alankar Junction Hanamkonda District - 506 001, T.S. have changed my Daughter name as **FAIQA** (Old Name) to **MEHWISH NAAZ** (New Name).
NTW-00

**CHANGE OF NAME**

★**I, ALMIN ABUWANI, S/o. Madat Ali** Abuwani, H.No. 8-8-54, Khojamohalla, GR Gutta, Near Jamat Khana, Warangal-506 002, Changed My Name from ALMIN ABUWANI to ALMIN MADAT ALI ABUWANI for all future purposes.
NT-6224

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


# గురుకుల పాఠశాలలో కౌంటింగ్

- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- ఉదయం 8గంటల నుంచి ప్రారంభం
- 12 గంటల వరకు తుది ఫలితాల వెల్లడి




తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల

మహబూబాబాద్, అక్టోబర్17(నమస్తేతెలంగాణ): జిల్లా కేంద్రంలోనే ఓట్ల లెక్కింపు కార్యక్రమం చేపట్టేందుకు అధికారులు పలు పాఠశాలలను పరిశీలించారు. జిల్లా పరిధిలో మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాలు పూర్తిగా ఉండగా, పాలకుర్తి, ములుగు, ఇల్లందు నియోజకవర్గాలకు చెందిన రెండు మండలాల చొప్పున మన జిల్లాలో కలిసి ఉన్నాయి. జిల్లాలో మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలు పూర్తి స్థాయిలో ఉన్నాయి. ఈ రెండు నియోజకవర్గాల ఎన్నికల వ్యవహారాలను జిల్లా ఎన్నికల అధికారి శశాంక పర్యవేక్షిస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని తొర్రూరు, పెద్దవంగర మండలాలు జనగామ జిల్లా, ములుగు పరిధిలో వచ్చే కొత్తగూడ, గంగారం మండలాలు ములుగు జిల్లా, ఇల్లందు నియోజకవర్గ పరిధిలో ఉండే బయ్యారం, గార్ల మండలాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఉండే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, సదుపాయాలను జిల్లా ఎన్నికల అధికారి చూస్తున్నప్పటికీ, పోలింగ్ ముందు రోజు ఈవీఎంల పంపిణీ, పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎంలను సంబంధిత జిల్లాలకు తరలించి భద్రపరచనున్నారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియను జిల్లా కేంద్రంలోనే నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు)లో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని గుర్తించారు. ఇక్కడ భద్రతతో పాటు మౌలిక వసతులు ఉన్నాయని గుర్తించారు. త్వరలోనే నివేదికను రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించనున్నారు. చుట్టూ భారీ ప్రహరీతో తోపాటు లోపల విశాలమైన స్థలం ఉంది. వీటితోపాటు తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సదుపాయాలు ఉన్నాయి. భద్రతపరంగా కూడా ఎలాంటి సమస్యలు తలెత్తవని గుర్తించి ఈ పాఠశాలను అధికారులు ఎంచుకున్నారు. నవంబర్ 30న పోలింగ్, డిసెంబరు 3న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రంగా గుర్తించారు. పోలింగ్ అనంతరం ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను గుర్తించారు.

### ఉదయం 8గంటల నుంచి లెక్కింపు..

డిసెంబర్ 3న ఉదయం 8గంటలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభం కానున్నది. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు వేర్వేరుగా ఏర్పాటు చేసిన గదుల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగనున్నది. మధ్యాహ్నం 12 గంటల వరకు రెండు నియోజకవర్గాల తుది ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతో పాటు 144సెక్షన్‌ను అమలు చేయనున్నారు. గెలిచిన అభ్యర్థుల వివరాలను ఎన్నికల అధికారులు ప్రకటించి, ధ్రువీకరణ పత్రాలను అందజేయనున్నారు.

# కౌంటింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ శశాంక**



తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

మహబూబాబాద్, అక్టోబర్ 17 : అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కే శశాంక అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ నిర్వహణ కోసం మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల కోసం డివిజన్ కేంద్రాల నుంచి పోలింగ్ మెటీరియల్ స్వీకరణకు ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్, బాక్స్‌లు, భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూములు, సీసీ కెమెరాలు, భద్రత, కౌంటింగ్ విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది, మీడియా పాయింట్ తదితర ఏర్పాట్లపై అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ నెల 20 లోగా అన్ని వసతులు సమకూర్చి నివేదిక అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో ఎల్ అలివేలు, ఎన్నికల ప్రత్యేక అధికారులు, సూపరింటెండెంట్ పవన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### ఖర్చుల వివరాలు నమోదు చేయాలి

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను కచ్చితంగా నమోదు చేసి భారత ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని కలెక్టర్ కే శశాంక తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చుల నమోదుపై అకౌంటింగ్ బృందాలకు అవగాహన కార్యక్రమాన్ని ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలన్నారు. ప్రతి ఖర్చుకు ఆధారాలు ఉండేలా చూడాలన్నారు. నామినేషన్ వేసినప్ప టి నుంచి అభ్యర్థి ఎన్నికల కోసం చేసే ప్రతి ఖర్చు కో సం ప్రత్యేక బ్యాంకు ఖాతా ప్రారంభించాల్సి ఉం టుందన్నారు. అందులో నుంచి మాత్రమే ఎన్నికల ఖర్చు లు చేసుకోవాలని చెప్పారు. ఖర్చుల వివరాలను పరిశీలించేందుకు ప్రతి నియోజకవర్గ పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఎన్నికల వ్యయ పరిశీలకులు, వీడియోగ్రఫీ, అకౌంటింగ్, మానిటరింగ్ సెల్, కాల్ సెంటర్ తదితర బృందాలు వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, ఎంసీసీ నోడల్ అధికారి నర్మద, డీపీఈవో కిరణ్‌నాయక్, సూపరింటెండెంట్ పవన్ పాల్గొన్నారు.

### పోలింగ్‌కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

మహబూబాబాద్, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్లలో కనీస సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ కే శశాంక అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్, ఎన్నికల ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. మండలాలు, గ్రామాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు, భద్రతా సిబ్బంది, ఉద్యోగులకు అవసరమైన తాగునీళ్లు, విద్యుత్ సరఫరా, ర్యాంపులు, ఫర్నిచర్ తదితర వసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో రమాదేవి, తొర్రూరు ఆర్వో నర్సింహారావు, విద్యుత్ అధికారి నరేశ్, ఎన్నికల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

గంగారం, అక్టోబర్ 17: మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన అల్లెం కాంతారావు ఇటీవల మృతిచెందగా, అతడి కుటుంబ సభ్యులను మంగళవారం కోదండరామాలయ సేవా కమిటీ సభ్యులు పరామర్శించారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడం బాధాకరమన్నారు. అనంతరం క్వింటా బియ్యం అందజేశారు. కార్యక్రమంలో కోదండ రామాలయ సేవా కమిటీ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, వైస్ చైర్మన్ సైప సురేశ్, పల్లె సురేశ్, కమిటీ సభ్యులు సంతోష్, లక్ష్మయ్య, అశోక్ ఉన్నారు.



బియ్యం అందిస్తున్న సేవా కమిటీ సభ్యులు